


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,15 మే 2025

8 పేజీలు


### అమృత్ పథకంలో కేంద్రం రాష్ట్రానికి 10 వేల కోట్లు ఇస్తే

# రాజమండ్రికి 200 కోట్లు గ్రాంట్

**-కోటి 25లక్షల రూపాయలతో పద్మ విభూషణ్ చిరంజీవి పార్కు అభివృద్ధి**

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** బుధవారం స్థానిక కంబాల చెరువు జంక్షన్ వద్ద చిరంజీవి పార్కుగా రూడ పార్క్‌ను రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు),ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి,కూటమి నేతలతో కలిసి పండుగ వాతావరణంలో ప్రారంభించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వారు తోపాటు స్వాతంత్రం సమరంలో పాల్గొన్న యోధుల అమరవీరులు ప్రతిమలను పార్కు నందు ప్రతిష్టించడం జరిగిందని,భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా ఆదర్శంగా నిలిచేలా వారి విగ్రహాలు ఏర్పాటు చేశామన్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ నుంచి సుమారు 75లక్షల రూపాయలు మరియు అదనంగా కార్యక్రమానికి అవసరమైన రుడా నుంచి మ్యాచింగ్ ఫండ్స్ 50 లక్షల రూపాయలతో మొత్తం కోటి పాతిక లక్షల రూపాయలతో పార్కులు అభివృద్ధి చేయడం జరుగుచున్నదని ఆయన అన్నారు. ఈ పార్కులకు ఎంతో ఘన చరిత్ర ఉందని,ఆనాటికేంద్రమంత్రి చిరంజీవి ప్రారంభించాల్సి ఉండగా కొన్నిఅనివారకారణాల వలన పార్క్ ప్రారంభించడం జరగలేదని పేర్కొన్నారు. అప్పటినుండి వారి అభిమానులే పార్కు బాగోగులు చూస్తూ వస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పార్కును అభివృద్ధి చేసే విధంగా అందరికీ ఒక స్ఫూర్తి దాయకంగా నిలపాలని కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. చిన్న వయసులోని బ్రిటిష్ వారితో విరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తద్వారా భవిష్యత్ తరాల వరకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని లక్ష్యంతోనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ మల్లీ వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్వాతంత్రం సాధన కోసం ఆనాడు మన్యం ప్రాంతాన్ని ఎంచుకొని అక్కడి నుండే ప్రజలను చైతన్యవంతులను చేసి బ్రిటిష్ వారితో విరోచితంగా పోరాడి స్వాతంత్ర్య సాధనకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఫణంగా పెట్టిన అమరవీరుడు విగ్రహాన్ని మనం ప్రతిష్టించుకోవడం భావితరాల వారికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రుడాచైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరి కరణ అనేది చాలా వేగంగా జరుగుచున్నదన్నారు. పట్టణాలకు పల్లె ప్రాంతాల నుంచి ప్రజలు నివాసానికి వస్తున్నారని ఇటువంటి తరుణంలో పార్కులను, స్పోర్ట్స్‌కు సంబంధించి ఇన్ఫోస్ట్రక్చర్ అభివృద్ధి కి ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదిగా రూడ మరియు ఆర్ఎంసి అథారిటీ వారికి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ క్రమంలోనే చిరంజీవి గారి పేరున ఉన్న పార్కును ప్రారంభించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. రాజమహేంద్రవరం నగరాన్ని త్వరలోనే సుందరంగా రూపుదిద్దుకోవటం నగర ప్రజలు చూస్తారని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీను, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నైపుణ్యాభివృద్ధి శిక్షణను యువత సద్వినియోగం

# చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**




**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లా నైపుణ్యాఅభివృద్ధి కేంద్రం ద్వారా వివిధ అంశాలపై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. పిఠాపురం గవర్నమెంట్ పొలిటెక్నిక్ కళాశాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో... నిర్వహిస్తున్న స్కిల్ హబ్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్,పాడా పీడీఎ చైత్రవర్షిణి,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ బ్యుటీషియన్ కోర్సు ఇతరఅంశాలపై

- తరువాయి 2లో..

### మ్యారేజ్ రిజిస్ట్రేషన్‌తో

# మోసాలకు అడ్డుకట్ట





**- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో యుక్త వయసుకు వచ్చిన అమ్మాయిలు కొంతమంది అబ్బాయిల దగ్గర మోసపోకుండా ఉండాలంటే మ్యారేజ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టాసింహాచలం సూచించారు. రంపచోడవరంఐటీడీఏ కార్యాలయంలో ఏజెన్సీ ఏడు మండలాల పరిధిలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులు,ఈఓపిఆర్‌డి అధికారులతో పెళ్లిళ్లు చేసుకునే యువతీ యువకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొనే విధంగా ప్రాజెక్ట్ అధికారి సింహాచలం బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని సచివాలయాలపరిధిలోని

- తరువాయి 2లో..

### భూ సంబంధిత సమస్యల

# శాశ్వత పరిష్కారానికే రీ-సర్వే

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** భూసంబంధిత సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఉద్దేశించబడిన ఒక ముఖ్యమైన ప్రక్రియ రీసర్వే అని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. బుధవారం అమరావతి నుండి భూ పరిపాలన ముఖ్య కార్యదర్శి ఎన్.ప్రభాకర్ రెడ్డి 26జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించిభూముల క్రమబద్ధీకరణ చట్టం - 2025,అందరికీ ఇల్లు, నీటి తీరువా వసూళ్లు, రీసర్వే పైలెట్ ప్రాజెక్టు రెండో దశపురోగతి అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరంఆమెఅధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రెండవ దశ రీసర్వేకు సంబంధించి నిర్దేశిత గడువులను విధించిందని ఆ మేరకు పక్కాగా ప్రక్రియలను ఒకదాని తరువాత ఒకటి నిర్వహించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. గ్రామ మండల సర్వేయర్లు రీసర్వే డీటీలు,తహశీల్దార్లుపూర్తి సమన్వయంతో భూ రికార్డులను స్వచ్ఛీకరించి భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా అత్యంత



శ్రద్ధతో ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రీసర్వేతో భూ సమస్యలుతొలగి రైతులకు, భూ యజమానులకు శాశ్వత పరిష్కారంలభించడంతోపాటుగా భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారంలేని రికార్డులు అందుబాటులోకి వస్తాయన్నారు. భూసర్వే జరిపే ముందు రైతులకు నోటీసులు జారీచేసి గ్రామంలో రైతులభూములతోపాటు గ్రామసరిహద్దులు, ప్రభుత్వ ఇతరత్రా భూములను

- తరువాయి 2లో..

# అడివి జంతువులకు ట్రాప్‌లు వేస్తే కఠిన చర్యలు తప్పవు

**–జగ్గంపేట సీఐ వైఎస్ శ్రీనివాస్**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ట్రాప్‌లు పెట్టే వారి సమాచారం ఇవ్వాలని కోరుతూ సర్కిల్ పరిధిలోని గ్రామంలలో రిక్వెస్ట్ లెటర్స్‌ను గ్రామాధికారులకు సిబ్బందికి మరియు మహిళా పోలీసు వారికి మరియు గ్రామంలో పెద్దలకు పంపిన జగ్గంపేట పోలీసులు మన గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలగ్రామాలలోకొంతమంది వన్యప్రాణు లను వేటాడుట కొరకు నాటు బాంబులు, నాటు తుపాకులు, విద్యుత్ వైర్లతో విద్యుత్ ఘూతాలకు గురిచేసి వేటాడుట చేసే అలవాటు ఉన్నది. గతంలో అలాంటి సంఘటనలు జరిగి కొంతమంది ప్రాణాలు కోల్పోవుట, అవయవాలు కోల్పోవుట, అమాయక రైతులు, రైతు శ్రామికులు, పశుకాపరులు, ప్రజలు, పశువులు చనిపోవుట జరిగిన సందర్భాలు ఉన్నాయి. గ్రామంలో ఒకరిద్దరి స్వార్థం కోసం అమాయకులు, మూగ జీవాలు బలి అయిపోవుచున్నవి. ఈ నోటీసు ద్వారా మిమ్మల్ని కోరేది ఏమనగా
1)మీ మీ గ్రామాలలో నాటు బాంబులు తయారీదారులు ఉంటే వారి వివరాలు పోలీస్ వారికి తెలియచేయవలెను. 2)మీ మీ గ్రామాలలో విద్యుత్ వైర్లతో ట్రాప్ చేసి విద్యుత్ ఘూతాలకు పాల్పడేవారిసమాచారం పోలీసువారికి తెలియచేయ వలెను. 3)మీ మీ గ్రామాలలో నాటు తుపాకీలు ఎవరి వద్ద నైనా ఉన్నచో సమాచారం వెంటనే పోలీస్ వారికి తెలియ చేయవలెను. 4)మీ మీ గ్రామాలలో వన్య ప్రణులను వేటాడే అలవాటు ఉన్న వారి సమాచారము తెలియచేయవలెను. మీరుపై సమాచాం మును పోలీస్ వారికి తెలియ పరచినయడల మీవివరాలు గోప్యముగా ఉంచబ డును. సంప్రదించవలసిన ఫోన్‌నంబర్స్. సీఐ, జగ్గంపేట: 9440796529బీ ఎస్ఐ, జగ్గంపేట: 9440796569బీ ఎస్ఐ, కిర్లంపూడి: 9440904834 ఎస్ఐ, గండేపల్లి: 9440904841 టోల్ ఫ్రీ నంబర్ 100/112. ఈ విషయంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారు వారి సిబ్బంది, వీఆర్వో గారు, వీఆర్‌ఏ గారు వారి సిబ్బంది మరియు మహిళా పోలీసులు, గ్రామ పెద్దలు, విద్యావేత్తలు, వన్యప్రాణి ప్రేమికులు సామాజిక బాధ్యతగా భావించి మన మండలాల గ్రామాలలో ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా సహకరించాలని ఈ రిక్విజేషన్ లెటర్ ద్వారా తెలిపారు.

## సరస్వతి నది పుష్కరాలకు రావులపాలెం నుంచి ప్రత్యేక బస్సులు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి ఈనెల 15వ తేదీన రెండు ప్రత్యేక బస్సులు నడపుతున్నట్లు డిపో మేనేజర్ జి.జి.వి. రమణ తెలిపారు. వరంగల్, వేములవాడ,కొండగట్టు, ధర్మపురి, కాలేశ్వరం, రామప్ప దేవాలయాల దర్శనాలతో పాటు సరస్వతీ నదిలో పుష్కర స్నానం చేసే విధంగా ఏర్పాటు చేసామని తెలిపారు. టిక్కెట్ ధర రూ.2200 అని చెప్పారు. ప్రయాణికుల నుంచి విశేష స్పందన రావడంతో 20వ తేదీన మరో రెండు సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈనెల 22వ తేదీన తిరిగి బస్సులు రావులపాలెం చేరుతాయని తెలిపారు. అలాగే వేసవి సెలవుల సందర్భంగా విహారయాత్రలకు, తీర్థయాత్రలకు ప్రత్యేక బస్సులు నడుపుటకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్గో సేవలు కూడా మరింత విస్తృత పరిచామని ఒక కేజీ నుంచి 10 టన్నుల వరకు మామిడి, అరటి,కొబ్బరికాయలు, లగేజీఅతి తక్కువ ఛార్జీతో భద్రంగా హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, సాలూరు, విజయనగరం, బెంగళూరు పట్టణాలకు పంపించగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు, అడ్వాన్స్ టికెట్ల కోసం డిపో మేనేజర్ – 9959225537, అసిస్టెంట్ మేనేజర్ – 7382911871, బస్ స్టేషన్ ఎంక్వైరీ – 9959225549 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా రవికిరణ్



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** రాజవొమ్మంగి యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా అక్కపల్లి రవి కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ రవి కిరణ్ కు సబ్ మేనేజర్ సామ్రాట్, సతీష్,లారెన్స్,చింతల్లి మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. అడ్డతీగల మండలానికి చెందినరవి కిరణ్ కేరళ, కర్ణాటక, కాకినాడ,అడ్డతీగల బ్రాంచ్‌లలో పని చేసి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు సూర్యకు తెలిపారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజి తరువాయి**

శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. శిక్షణకాలం,కోర్సు వివరాలుఅడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ .యువతకు ఆసక్తి ఉన్న అంశాలపై శిక్షణకల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధిసంస్థద్వారా వివిధఅంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈఅవకాశాన్ని యువత సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈపరిశీలనలో జిల్లానైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు,పాలిటెక్నిక్‌కళాశాల ప్రిన్సిపల్ మురళి పిఠాపురం తహసీల్దార్ గోపాలకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ‘పోలవరం’ నిర్వాసితుల సమస్యలపై వినతి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం నిర్వాసితుల సమస్యలపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబర్ విజయభారతి కి నిర్వాసితులు వినతిపత్రాన్ని అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నారిగండి ఆర్ అండ్ ఆర్ కాలనీ, మూలమెట్ట, పెనికిలపాడు గ్రామాలను సందర్శించి పోలవరం నిర్వాసితులతో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ మెంబర్ విజయభారతి (న్యూఢిల్లీ) మాట్లాడారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులైన తమకు నేటికీ భూమికి భూమి ఇవ్వకపోవడం, భూమికి నష్ట పరిహారం ఇవ్వకపోవడం,18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం, ఇళ్లు నిర్మించకపోవడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, స్కూల్ చుట్టూ ప్రహరీ లేకపోవడం, రక్షిత తాగునీరు ఆరో ప్లాంట్ లేకపోవడం, సరైన రోడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశామన్నారు. దేవీపట్నం మండలంలో శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ బిల్డింగులకు కొత్తవి భవనాలు మంజూరు చేయాలని కోరారు. మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయాలని, ముసురుమిల్లి ప్రాజెక్టు కెనాల్ ద్వారా దేవారం, శరభవరం గ్రామపంచాయతీల్లో రైతులకు సాగునీరు మొదలైన సమస్యలపై వినతి పత్రాలు అందజేశామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయిరాం రెడ్డి, అరగంటి వీరభద్ర రెడ్డి, ముర్ల రమేష్ రెడ్డి, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పోలవరం నిర్వాసితులు, రంపచోడవరం ఐటీడీఏ పీ కట్టా సింహాచలం, దేవీపట్నం తాసిల్దార్ కె. సత్యనారాయణ, రంపచోడవరం సీఐ రవికుమార్, దేవీపట్నం ఎస్ఐ కె.షరీఫ్, ఆర్.ఐ భూలక్ష్మి, వీఆర్వో విగ్నేష్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యారేజ్ రిజిస్ట్రేషన్‌తో మోసాలకు అడ్డుకట్ట

**మొదటిపేజి తరువాయి**

గ్రామాల్లో యుక్త వయసుకు వచ్చిన యువతులు కొంతమంది అబ్బాయిలు దగ్గర మోసపోకుండా పెళ్లిళ్లుచేసుకున్నతర్వాత తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని పంచాయతీ సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు ఆయా గ్రామాలలో పెళ్లిళ్లు చేసుకునే యువతీ యువకులు పెళ్లిళ్లు చేసుకున్న తర్వాత తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొనే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. కొంతమంది అబ్బాయిలు ఇతర గ్రామాలు నుండి వచ్చిపెళ్లి చేసుకొనిమాయమాటలు చెప్పి కొంతకాలం తర్వాత వదిలేసి వెళ్లిపోతున్నారని ఇసుకపట్ల గ్రామంలో తమదృష్టికిరావడం జరిగిందని ఆయన తెలిపారు. ఇకనుండి ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గ్రామాలలో ఎక్కడ పెళ్లిళ్లు చేసుకున్నా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,అప్పుడే పెళ్లి చేసుకున్న యువతీ యువకులకు భద్రత ఉంటుందని ఆయన అన్నారు. పెళ్లిళ్లు చేసుకునే వారు రిజిస్ట్రేషన్ చేసుకుంటే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో బాల్య వివాహాలు నిర్మూలించాలని, అదేవిధంగా టీనేజీ ప్రెగ్నెన్సీలు అరికట్టే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. గ్రామాల్లో వ్యాధులు నివారణకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రతీ గ్రామంలో త్రాగునీటి సౌకర్యం ప్రజలకు ఏర్పాటు చేయాలన్నారు. జనన మరణ ధ్రువపత్రాలకు దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సకాలంలో ప్రజలు నుండి ఇంటి పన్నులు కట్టించాలన్నారు. సచివాలయం అధికారులు, సిబ్బంది పిఆర్ యాప్ 1 ఉపయోగించాలన్నారు. ఐఏఎస్ అధికారులు కొన్ని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తారని, వచ్చిన అధికారులకు పల్లె నిద్రకు కావాల్సిన ఏర్పాట్లు గ్రామాల్లో చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌డిఓ కె.కోటేశ్వరరావు, డిఎల్ పిఓ కెయుఆర్‌ఎల్ పద్మజ, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి రమణి, ఈవో పీఆర్‌డి శివకుమార్, గ్రామ కార్యదర్శులు, డిఎల్‌పిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సంబంధిత సమస్యల శాశ్వత పరిష్కారానికే రీ-సర్వే

**మొదటిపేజి తరువాయి**

కొలతలు వేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా రైతులకు, భూయజమానులకు శాశ్వత మేలు జరుగుతుందన్నారు. రైతులసమక్షంలోనే భూమి కొలతలు కొలిచి భూమికిహద్దులు నిర్ణయించాల న్నారు. రీసర్వేలో తప్పులుదొర్లకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి, ప్రతి బ్లాక్‌కు అధికారులను కేటాయించి రోజుకు 20ఎకరాల మేరకే రీసర్వే చేయాలన్నారు. ఒక బ్లాక్‌లో ఉన్న భూయజమానులందరికీ వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. భూ సమస్యలు తలెత్త కూడదనేది రీసర్వే ప్రధాన ఉద్దేశమని, రైతులు పక్కా భూ రిజిస్ట్రేషన్లు చేసుకొనేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వర్ణాంధ్ర ఏ2047 సాధన దిశగా పక్కా గృహాల నిర్మాణాన్ని సులభతరం చేసేందుకు అందరికీ ఇల్లు అనే దార్శనికతతో ఇళ్లులేని పేదలకు ఇంటి పట్టా పంపిణీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమం కింద ఇంటి స్థలం పరిమాణం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం కుటుంబంలోని మహిళ లబ్ధిదారు పేరుపై జారీ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి అందుబాటులో లేని చోట, భూములను సేకరించి, గృహ నిర్మాణాలను ఏపీ టిడ్కో ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తారన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారు జీవితకాలంలో ఒకసారి ఇంటి స్థలాన్ని పొందేందుకు అర్హులు. ఇంటి స్థలం పట్టా మంజూరు చేసిన తేదీ నుంచి రెండేళ్లలోపు లబ్ధిదారుడు ఇంటిని నిర్మించాలన్నారు. లబ్ధిదారుడు బిపిఎల్ వర్గానికి చెందినవాడై చెల్లుబాటు అయ్యే బియ్యం కార్డును కలిగి ఉండాలని లబ్ధిదారునికి ఎక్కడ సొంత ఇల్లు లేదా ఇంటి స్థలం ఉండకూడదన్నారు. జిఎస్‌డబ్ల్యూఎస్ పోర్టల్‌లో ‘హౌసింగ్ ఫర్ ఆల్’ ప్రోగ్రామ్ కింద హౌస్ సైట్‌ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను దాఖలు చేయడం ప్రారంభించారన్నారు. గతంలో ఇచ్చిన నివేశన స్థలాలలో రెండు సంవత్సరాలు దాటి ఇంకను ఇల్లు నిర్మించుకొని పక్షంలో ఉన్న గృహాలను రీ సర్వే చేస్తూ వాటిని కొత్త వారికి కేటాయించాలన్నారు. నీటి తీరువా వసూళ్లు ముమ్మరం చేస్తూ నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ రాజకుమారి, ఆర్డీవోలు పి శ్రీకర్, డి.అఖిల, కె.మాధవి, సర్వే అండ్ ల్యాండ్‌రికార్డ్స్ ఏడి కే.ప్రభాకర్, ఎస్‌డిసి కృష్ణమూర్తి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, భూపరిపాలన సూపరింటెండెంట్ బోసు బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ప్లాటినం సభ్యునిగా డా॥ రాయుడు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** చేయూత స్వచ్ఛంద సేవ సంస్థలో అత్యంత కీలక సభ్యులలో ఒకరైన శ్రీ లాస్య హాస్పిటల్ అధినేత రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ పూర్వపు కోశాధికారి డా॥ త్రిమూర్తురాయుడుకు ప్లాటినం సభ్యత్వంను సంస్థ వ్యవస్థాపకులు డా॥ ఎం రవికుమార్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ప్రారంభించినప్పుడు నుండి అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తూ అనేక సూచనలను అందిస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. చేయూతలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించడమే కాక వారికి అవసరమైన వేలాది రూపాయలు విలువచేసే మందులను కూడా ఉచితంగా డాక్టర్ రాయుడు అందజేసి ఆరోగ్యవంతులుగా చేస్తున్నారని వివరించారు. పండుగ సమయాల్లో ఆ పిల్లలకు స్వీట్స్ తో పాటు దీపావళి సామాన్లు కూడా అందించడమే కాక తన కుమారునితో కలసి వారితో పండుగ జరుపుకోవడం డాక్టర్ రాయుడు లోని ప్రత్యేకత అన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం దైనందిన కార్యక్రమాలలో ఒకటిగా ఆయన నిర్దేశించుకున్నారని చెప్పారు. ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ చేయూత విద్యార్థుల పట్ల ప్రేమానురాగాలు కనపరచడంలో డా॥ రాయుడు ఏనాడు అశ్రద్ధ వహించకపోవడం గొప్ప విషయమన్నారు.

చర్మ సంబంధ వ్యాధుల పట్ల చేయూత విద్యార్థులకు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ వారి విద్య జీవితానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడడంలో డాక్టర్ రాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయం. విద్యార్థులను అక్కున చేర్చుకోవడమే కాక వారి విద్యకు అవసరమైన సహకారం కూడా అందిస్తూ విద్యావంతుల చేసే ప్రక్రియకి చేయూతనివ్వడం ఆయనలోని సేవా భావానికి నిదర్శనంఅన్నారు .ప్రతినెల చేయూత అందిస్తున్న పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమంలో కూడా తనవంతు భాగస్వామ్యాన్ని అందించి దీర్ఘకాలిక వ్యాధిని అనుభవిస్తున్న పిల్లలకు మరియు పేరెంట్స్‌కు డా॥ రాయుడు అండగా నిలబడటం ఆ కుటుంబాలలో ఆనందాన్ని కలిగించే విషయం అన్నారు. కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అలీమ్, ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణమూర్తి, కృష్ణా రెడ్డి, స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** రెవెన్యూ జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో 216 జాతీయ రహదారి నిర్మాణంలో ఉత్పన్నమైన భూసమస్యలను అధిగమించి రోడ్డు నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారులు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్‌హెచ్ 216 నిర్మాణ పనులు భూసేకరణ అవార్డులు నష్టపరిహారాల చెల్లింపు అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార దిశగా ముందడుగు వేయాలని సూచించారు. అమలాపురం-భట్నవిల్లి రోడ్డు వెంబడి డ్రైనేజ్ నిర్మించాలని సూచించారు. నష్టపరిహారాలను భూ యజమాన్యాలకు జాప్యాలకు తావు లేకుండా త్వరితగతిన చెల్లించాలని జాతీయ రహదారులు అధికారులకు సూచించారు. రాజోలు మండలంలో ఎన్‌హెచ్ 216 మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రత హెచ్చరిక బోర్డులు ఏర్పాటు వంటి భద్రతా చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో డిఆర్‌ఓ రాజకుమారి, జాతీయ రహదారులు అథారిటీ పదక సంచాలకులు సాయి శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి వనుము సోమ శేఖరరావు, డీఈవో షేక్ సలీం భాష, పబ్లిక్ పరీక్షల సూపరింటెండెంట్ హనుమంతరావు, ఉప విద్యాశాఖ అధికారి జీవివి సుబ్రహ్మణ్యం, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'శ్రీసత్య' లో జాతీయ రూట్ కెనాల్ అప్రిసియేషన్ దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక నాగమల్లితోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతీయ రూట్ కెనాల్ అప్రిసియేషన్ దినోత్సవంసంధర్భంగా ఎండోడాంటిష్ట్ డా.శ్రీవల్లిచే రూట్ కెనాల్ వైద్యం గురించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూ జాతీయ రూట్ కెనాల్ అప్రిసియేషన్‌డే 2005లో దంతవైద్యుడు డాక్టర్ క్రిస్‌క్రామెర్ సృష్టించారని, పుచ్చిన దంతాల బాధాకరమైన మరియు అసౌకర్య లక్షణాలను తగ్గించడానికి రూట్ కెనాల్ ఒక అవసరమైన మరియు అత్యంత ప్రభావవంతమైన మార్గమని, పంటి నొప్పి, పెరిగిన సున్నితత్వం, దంతక్షయం యొక్క ఇతర సంకేతాలు వంటి లక్షణాలను అనుభవిస్తున్నట్లయితే, మీ పంటి లోపల బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లనీ. ఈ ఇన్ఫెక్షన్‌ను తొలగించడానికి, మీ దంతవైద్యుడు రూట్ కెనాల్ వైద్యం చేస్తారని అన్నారు. రూట్ కెనాల్ చికిత్స పిప్పు సోకిన లేదా తీవ్రంగా దెబ్బతిన్న పంటిని కాపాడుతుందని, మీ దంతవైద్యుడు పంటిని తొలగించాల్సిన అవసరం లేకుండా సమస్యను పరిష్కరించడానికి మరియు మీ లక్షణాలను తగ్గించడానికి అనుమతిస్తుందని తెలిపారు.

డా. శ్రీవల్లి మాట్లాడుతూ రూట్ కెనాల్ వైద్య విధానం బాధాకరమైనవి కావని, దంతవైద్యులు ఆప్రాంతాన్నితిమ్మిరి చేయడానికి స్థానిక అనస్థీషియాను ఉపయోగిస్తారని, తద్వారా ప్రక్రియ అంతటా సౌకర్యవంతంగా ఉంటుందని, చాలా మంది రోగులు స్వల్ప ఒత్తిడి లేదా కంపనాన్ని మాత్రమే అనుభవిస్తున్నారని, కానీ గణనీయమైన నొప్పి లేదని నివేదిస్తున్నారని, రూట్ కెనాల్ ఇన్ఫెక్షన్ లేదా క్షయం వల్ల కలిగే తీవ్రమైన పంటి నొప్పిని తగ్గిస్తుందని అన్నారు. దంతాలను తీసివేయకుండా కాపాడుకునే అద్భుతమైన వైద్య విధానమే రూట్ కెనాల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. యేరూష, భవాని, ప్రజలు పాల్గొన్నారు.

# ధైర్య సాహసాలకు ప్రతీక ఛత్రపతి శంబాజీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** దక్షిణ భారతదేశంలో మొగల్ దండ యాత్రలను నిలువరించడంలో కీలక పాత్ర పోషించిన చత్రపతి శంభాజీ ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంత జనరల్ మేనేజర్ ఐ.ప్రసాద్ నాయుడు నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో చత్రపతి శంబాజీ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ పెద్ద కుమారుడైన శంభాజీ 1657 మే 14 న పూణేలో జన్మించారని అన్నారు. మరాఠా రాజ్యానికి రెండవ రాజుగా సేవలు అందించిన శంభాజీ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కరువు సహాయ చర్యలను చేపట్టారని అన్నారు. అనేక భాషలలో పండితుడైన శంబాజీ అనేకమంది హిందూ జాతీయవాదులలో ప్రజాదరణ పొందారని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నానాజీకి అభినందనలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన భారత్, పాక్ యుద్ధ సమయంలో మృతి చెందిన సామాన్య పౌరులు, సైనికుల ఆత్మ శాంతి కోరుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాకినాడ గ్రామీణ శాసన సభ్యులు పంతం నానాజీ అభినందనీయులని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ సందర్భంలో ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరించిన తీరు ఇంట బయట ఆయన ప్రతిష్టను మరింత పెంచిందన్నారు. ప్రపంచ దేశాలలో మోడీ మరింత శక్తివంతంగా కీర్తి ప్రతిష్టలను ఆర్జించారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా పళని క్షేత్రంలో మురుగన్ స్వామికి, మధురలో మీనాక్షి అమ్మవారికి ఎమ్మెల్యే నానాజీ ప్రత్యేక పూజలు చేయడం హర్షనీయమని అడబాల తెలిపారు.

# పౌష్టికాహారం పంపిణీ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రమణయ్యపేటలోఅడబాలట్రస్ట్ కార్యాలయంలో విశ్రాంత తాసిల్దార్ రేలంగి బాపిరాజు సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మనమెంత సంపాదించుకున్నాం అనేది ముఖ్యం కాదని కానీమనం ఎంతమందికి సహాయంచేశామన్నది ముఖ్యమన్నారు.పేదలకు దానధర్మాలు చేయడంలో ఎంతో సంతృప్తి లభిస్తుందని అన్నారు. ఆదిశగా విశ్రాంతి తాసిల్దార్ రేలంగి బాపిరాజు తన పింఛనులో ప్రతినెల ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు సమకూర్చడం అభినందనీయమనివెంకటేశ్వరరావు తెలిపారు.ఈకార్యక్రమంలో డాక్టర్ సువర్ణరాజు,అడబాలరత్న ప్రసాద్ ,కుమార్‌యాదవ్,ఓంనమశ్శివాయ,జి.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# ఈ నెల 19న రామచంద్రపురంలో జాబ్ మేళా



**- ప్రముఖ ఎల్రక్టానిక్స్ కంపెనీలో పలు ఉద్యోగ అవకాశాలు**

**- సద్వినియోగం చేసుకోండి : మంత్రి వాసంశెట్టి సుభాష్.**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్** : ప్రముఖ ఎల్రక్టానిక్స్ సంస్థలో పలు విభాగాల్లో ఇంజనీర్ పోస్టులనియామకాలు కోసం ఈనెల19న (సోమవారం) కెవిఆర్ హాస్పిటల్ వద్ద ఉన్న ఉపాధిభవన్‌లో ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాకు 2022 నుండి 2025 మధ్యలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు. సొల్యూషన్ సపోర్ట్ ఇంజనీర్ పోస్టులకు డిప్లొమా లేదా బి టెక్ (ఈఈఈ, ఈసీఈ, ఈఐఈ), బిఎస్సీ (ఎలక్ట్రానిక్స్) చదివిన 18 నుండి 25 ఏళ్లలోపు పురుష అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి వార్షిక జీతం సుమారు మూడు లక్షలు వరకూ ఉంటుందన్నారు. పని స్థలం పాన్ ఇండియా. అలాగే టెక్నికల్ సపోర్ట్ ఇంజనీర్ పోస్టులకు డిప్లొమా లేదా బిటెక్ (డిఎస్ఈ, ఐటి, ఐఓటి), బిఎస్సీ (కంప్యూటర్స్) చదివిన 20 నుండి 25 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. పురుషులు పాన్ ఇండియాలో, మహిళలు మంగళగిరిలో పని చేయాల్సి ఉంటుందన్నారు. జీతం రెండు నుండి మూడు లక్షల మధ్య ఉంటుందన్నారు. అలాగే పిసిబి డిజైనర్ పోస్టులకు బిటెక్ (ఈఈఈ, ఈసీఈ, ఈఐఈ)లో 80 శాతం మార్కులతో పాస్ అయిన 20 నుండి 28 ఏళ్ల అభ్యర్థులు అర్హులు. పని స్థలం మంగళగిరి. వార్షిక జీతం మూడు లక్షలు. అలాగే ఇన్సులేషన్ ఇంజనీర్ పోస్టులకు ఐటిఐ (ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) చదివిన 18 నుండి 25 ఏళ్లలోపు పురుష అభ్యర్థులు అర్హులు. పని స్థలం పాన్ ఇండియా. వార్షిక జీతం మూడు లక్షలు. అర్హులైన, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు ప్రతివారం ఉద్యోగ భవన్‌లో పలు దిగ్గజ కంపెనీలతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు.

# ఆహారపు అలవాట్లతోనే ఆరోగ్యం



**కాకినాడ,మేజర్‌న్యూస్** : జీవిత పర్యంతం సంపూర్ణ ఆరోగ్యంతో, చక్కని శరీర దారుణ్యంతో సుఖమయ జీవితాన్ని గడపాలంటే మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని ఫార్మసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఆహారంలో కొవ్వు, తీపి పదార్థాలు తక్కువగా తీసుకోవాలని, వివిధ రకాలైన ఆహార పదార్థాలను తగిన పరిణామంలో రోజులో ఒకేసారి కాకుండా నాలుగైదు సార్లు తీసుకోవాలని అన్నారు. ఆహారంలో కాయగూరలు, పప్పు ధాన్యాలు, పండ్లు తీసుకోవాలని రోజు ఎనిమిది నుండి పది లీటర్ల ద్రవపదార్థాలు ఉండేలా చూసుకోవాలని శ్రీవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, చింతపల్లి సుబ్బారావు, యనమల రామం, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను గ్రీవెన్స్ అధికారి మాత్రమే పరిష్కరించాలి



**కాకినాడ, మేజర్‌న్యూస్** : ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరకు ప్రజల నుండి అందిన అర్జీలను గ్రీవెన్స్ అధికారి మాత్రమే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డిఎల్‌డిఓ వాసుదేవరావు, హౌసింగ్ పిడి ఎన్.వి.వి.సత్యనారాయణ లతో కలిసి డిఆర్ఓ గ్రీవెన్స్ దరఖాస్తులు పరిష్కారం చేసే విధానంపై పలు సూచనలు చేశారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలో వాటి గురించి వివరించారు. దరఖాస్తు చూసిన వెంటనే తమ శాఖకు సంబంధించినదో కాదో పరిశీలించి తమ శాఖకు సంబంధించినట్లయితే ఓకే చేయాలని, కాదన్నట్లయితే సంబంధితశాఖ వారికి ఫార్వర్డ్ చేయాలని ఆయన సూచించారు. తమ శాఖకు సంబంధించినది అయితే తరువాత ఆ గ్రీవెన్స్ పరిశీలించి గ్రీవెన్స్ దారుని సమస్య ను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. క్రింది స్థాయి అధికారులకు బదలాఇంచ వద్దని ఆయన సూచించారు. గ్రీవెన్స్‌దారులతో పొలైట్‌గా, సానుకూల దృక్పథంతో మాట్లాడాలని, ఎండార్స్మెంట్ వేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి వేయాలని ఆయన సూచించారు. సమస్య పరిష్కరించిన తదుపరి ఆ విషయం గ్రీవెన్స్‌దారునికి అందజేసి అతని నుండి సంతృప్తి పొందే విధంగా పరిష్కారం చేయాలని ఆయన సూచించారు. పరిష్కరించిన గ్రీవెన్స్ లను జిల్లా స్థాయి అధికారి మొదటి సారి ఆడిట్ చేస్తారని, దానిని జిల్లా స్థాయి కమిటీ రెండవసారి ఆడిట్ చేస్తుందని ఆ సమస్యను సక్రమంగా పరిష్కరించక పోయినట్లయితే సంబంధిత అధికారికి మేమో జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దానిపై జిల్లాఅధికారిసక్రమంగా ఆడిట్ చేయకపోయినట్లయితే జిల్లా అధికారికి కూడా మెమో జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాస్థాయి టీము ఆడిట్ చేసిన గ్రీవెన్స్‌లను రాష్ట్రస్థాయిలో మూడో విడత ఆడిట్ నిర్వహించి వారు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి లబ్ధిదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించక పోయినట్లయితే రాష్ట్రస్థాయి నుండి కూడా మెమోలు జారీచేయడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. జిల్లాఅధికారులు గ్రీవెన్స్ పరిష్కరించేటప్పుడు లబ్ధిదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని ఆయన సూచించారు. పరిష్కరించలేని సమస్యలు ఉన్నట్లయితే అట్టి విషయాన్ని నమోదు చేయాలని ఆయన అన్నారు. ప్రజల నుండి అందిన ప్రతి ఆర్జీని నిర్దిష్ట కాలపరిమితిలోపు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని డిఆర్ఓ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మవిశ్వాసం



**కాకినాడ, మేజర్‌న్యూస్** : ఆడపిల్లలపై వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని,ఆకతాయిలనుఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎం.రాఘవేంద్రరావు పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో కరాటే పోటీలో విజేతలకు ప్రశంస పత్రాలు, మెడల్స్ పంపిణీ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో ఇటీవల జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ట్రైక్వాడో ఛాంపియన్షిప్ సబ్ జూనియర్స్, క్యాడెక్ట్, జూనియర్స్ పోటీలలో బోటు క్లబ్ ఉద్యానవనంలో శిక్షణ నిస్తున్న మాస్టర్ దడాల సతీష్ సారధ్యంలో పెద్ద స్థాయిలో పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని అన్నారు. చిన్నతనం నుంచి శారీరక వ్యాయామం చేయడం వలన దృఢంగా ఎదుగుతారని అన్నారు. ఈనాడు బాలల్లో ఒబెసిటీ అధికంగా ఉంటుందని దీనికి ప్రధాన కారణంశారీరకవ్యాయామం లోపించడమని డాక్టర్ రాఘవేంద్రరావు తెలిపారు. మాస్టర్ దడాల సతీష్ మాట్లాడుతూ తమ సంస్థ తరఫున కరాటే పోటీలలో పాల్గొన్న 14మందికి స్వర్ణ, 13 రజిత, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ జన్మదిన వేడుకలో దెందుకూరి



**అల్లవరం, మేజర్‌న్యూస్** : ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రఘురామకృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భీమవరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ వద్ద పెద్దఎత్తున నిర్వహించిన వేడుకలో రఘురామకృష్ణంరాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను గజమాలతోనాయకులు,అభిమానులుసత్కరించారు. సత్తిబాబు రాజు తోపాటు తరలివెళ్లిన పలువురునాయకులు, కార్యకర్తలు రఘురామ కృష్ణంరాజును కలిసి ఆయన పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్**:కోనసీమతిరుమలవాడపల్లి వెంకటేశ్వర స్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం రావులపాలెం మండలం, ఈతకోటకు చెందిన వెంకటేశ్వర స్వామివారి ఆలయ సీనియర్‌అసిస్టెంట్‌కే.కే.వి.ఎస్.ఎస్.ఎస్.ఆర్.ఎన్.వి.వర్మ, సుగుణవతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.56,100లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్‌నల్లంసూర్యచక్రధర్‌రావుస్వామివారిచిత్రపటం అందించారు.

# సిబిఎస్ఈ 10వ మరియు 12వ తరగతి ఫలితాలలో లక్ష్య ప్రభంజనం









**కాకినాడ,మేజర్‌న్యూస్** : మే 13వ తారీఖున విడుదలైన సిబిఎస్ఈ 10వ తరగతి మరియు 12వ తరగతి ఫలితాలలో లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్దులు అత్యుత్తమ ఫలితాలను కైవసం చేసుకున్నారు. సిబిఎస్ఈ 10వ తరగతి విద్యార్దులు 100%ఉత్తీర్ణతసాధించారు.లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుతున్న మంగళంపల్లి వెంకట సుందర నిహాల్ 490/500 మార్కులతో (98%) రీజన్‌లో మొదటి స్థానంలో ఉండగా జి.రిత్విక్ నరసింహ 488/500 (97.6%), నున్న శ్రీసాన్వి 482/500 (96%),పైడాసుదిత్ 479/500(96%)అత్యదిక మార్కులు సాధించారు. 40% విద్యార్దులు90%పైబడిమార్కులు సాధించగలిగారు. 10వ తరగతి ఫలితాలలో సబ్జెక్టుల వారీగా ఇంగ్లీషు (15), గణితం (7), తెలుగు (6), హిందీ (3), సైన్స్ (10), సోషల్ (12), ఐసిటి (18), విభాగాలలో విద్యార్దులు10పాయింట్స్ కైవసం చేసుకున్నారు. సిబిఎస్ఈ 12వ తరగతి ఫలితాలలో లక్ష్య విద్యార్ధి సత్యం 489/500 (98%) అత్యధిక మార్కులు సాధించి 100%ఉత్తీర్ణతసాధించారు.12వ తరగతిలో సబ్జెక్టు వారీగా ఇంగ్లీషు (15), గణితం (6),ఫిజిక్స్ (3), కెమిస్ట్రీ (7), బయాలజీ (7), కంప్యూటరు సైన్స్ (10), విభాగాలలో విద్యార్దులు 10 పాయింట్స్ సాధించారు. లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సుగుణరెడ్డి మాట్లాడుతూ సిబిఎస్ఈ 10వ తరగతి మరియు 12వ తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్దులను అభినందించారు. లక్ష్య 10వ తరగతి మరియు 12వ తరగతి అధ్యాపకులకు ప్రత్యేకఅభినందనలు తెలియ జేశారు. 10,12వతరగతి విద్యార్దులకు ప్రత్యేక మైన క్లాసులను ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈవిధంగా విద్యార్దులు అత్యధిక రిజల్ట్ సాదించినప్పుడే నిజమైన ఆనందం కలుగుతుందని తెలియ జేశారు. విద్యార్దులకు ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించడంలోలక్ష్యఎప్పుడుముందుంటుందని తెలియజేశారు .లక్ష్య విద్యార్దులు నాన్-అకడమిక్స్‌లోనేకాకుండాఅకడమిక్స్‌లో అత్యుత్తమ మార్కులతో తమ సత్తా చూపారని తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ వందన బోహ్రా గారికి వైస్ ప్రిన్సిపల్ హేమలత,ఇతరఅధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.ఆదిత్య విద్యసంస్థల ఛైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ లక్ష్యవిద్యార్దులు 100% ఉత్తీర్ణతతో 40%, విద్యార్దులు 90% మార్కులు సాధించినందుకు లక్ష్య డైరెక్టర్ డాక్టర్ సుగుణరెడ్డి గారిని కొనియాడారు. ప్రిన్సిపల్ మరియు అధ్యాపకబృందానికి అభినందనలు తెలియజేశారు. అత్యధికమార్కులు సాధించిన విద్యార్దులను అభినందించారు. లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం 10వ మరియు 12వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్ధులను, వారి తల్లితండ్రులను సత్కరించారు. లక్ష్య ఇంటర్ నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వందన బోహ్రా మాట్లాడుతూ సిబిఎస్ ఈ 10వ మరియు 12వ తరగతి ఫలితాలలో అనేక మంది విద్యార్ధుల 10 పాయింట్స్ సాధించారని తెలియజేసారు. విద్యార్ధుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం ఈవిజయానికికారణమని తెలియజేసారు.

# కష్టపడి చదివిన విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



## - జాయింట్ కలెక్టర్ నిషాంతి

**అమలాపురం, మేజర్ న్యూస్** : కష్టపడి చదివిన విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సొంతం అవుతుందని, భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసానికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిం చి భరోసాగా ఉండి అండగా నిలుస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి మెరిట్ విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అధిక మార్కులు పొందిన విద్యార్థినీ విద్యార్థులను జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా నిఘంటువులు బహుకరించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించడం చాలాముఖ్యమని,వారి కృషి, పట్టుదల, అంకితభావానికి ఈ ప్రశంసలు ఒక గుర్తింపుగా నిలుస్తాయన్నారు. మెరిట్ సాధించిన విద్యా ర్థులందరికీ ఆమె హృదయ పూర్వక అభినందనలు తెలిపారు విద్యార్థుల అద్భుతమైన విజయాలు జిల్లా విద్యా శాఖ పనితీరుకు నిదర్శనమని. ఈ విజయాలు పాఠశాలకే కాకుండా, మీ కుటుంబానికి కూడా గర్వకా రణంగా నిలుస్తారన్నారు.

విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఏయేఉన్నత చదువులు అభ్యసించాల నుకుంటున్నారన్న విషయాలను ఆమెఅడిగి తెలుసుకు న్నారు. మీరు భవిష్యతులో కూడా ఇలాంటి విజయాల పరంపరను ప్రతిదశలో సాధించాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు విద్యార్థుల కలలు ఆశయాలు సాకారం కావాలని ఆకాంక్షిస్తూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

ఈ విజయం కేవలం విద్యార్థుల ఒక్కరిదే కాదనీ. మీకు సహకరించిన మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులందరికీ కూడా అభినందనలు తెలిపారు.మీ ప్రతిభను విశ్వసించడం ద్వారా విజయం మీ వెంటే ఉంటుందన్నారు. ప్రతి దశలో టాపర్గా నిలవాలని సూచిం చారు. కెరీర్ గైడెన్స్ కొరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.

# వడగాల్పులు బారిన పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**అమలాపురం, మేజర్ న్యూస్** : కార్మిక శాఖ సూచనల మేరకు భవన నిర్మాణ రంగ కార్మికులు పరిశ్రమలు ఇతర సంస్థలలో ఆరు బయట పనిచేసే కార్మికులు వడగాల్పులు బారిన పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కార్మికశాఖ సహాయ కమిషనర్ టీ.నాగలక్ష్మి యాజమాన్యాలకు బుధవారం ఒక ప్రకటన ద్వారా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి వడగాల్పులు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరు బయట కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశంలో ఎండ వేడిమి తగలకుండా వీలైనంత వరకు నీడ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి దుకాణం, సంస్థ, పరిశ్రమలో కార్మికులకు అందుబాటులో మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ పాకెట్లు అవసరమైన వ్యక్తులకు పంపిణి చేయవలసిందిగా సూచించారు. ఎండవేడిమి తగలకుండా వీలైనంత వరకు పనివేళలలో ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు పనులు నిర్వహించాల్సిందిగా యాజమాన్యాలకు సూచించడం జరిగిందన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్, పరిశ్రమల యజమానుల సౌలభ్యాన్ని అనుసరించి మజ్జిగ, ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేయవలసిందిగా ఆమె సూచించారు. వడగాల్పులను తట్టుకునేందుకు తప్పనిసరిగా గొడుగు వాడాలన్నా రు. తెలుపు రంగు గల పలచటి కాటన్ వస్త్రాలను ధరించాలన్నారు. నెత్తికి టోపీ, లేదా రుణాలు కప్పుకోవాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ మరియు మంచి నీరు ఎక్కువగా త్రాగాలన్నారు. వేసవి కాలంలో నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదన్నారు. నెత్తికి టోపీ లేదా రుమాలు లేకుండా సూర్య కాంతిలో తిరగరాదన్నారు. వేసవిలో ఆరుబయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పని చేయరాదన్నారు. ఎండలో బయట నుండి వచ్చిన వెంటనే తీపి పదార్థాలు మరియు తేనె తీసుకోనకూడదన్నారు. శీతల పానీయాలు, మంచు ముక్కలు తీసుకుంటే గొంతుకు సంబంధించి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు.

# మహిళపై హత్యాయత్నం

## - 16 గంటలు నరకయాతన



**అల్లవరం, మేజర్‌న్యూస్** : డా. బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలంలోని ఓ మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో అల్లవరం సడక్ రోడ్డు సత్తెమ్మతల్లి గుడి సమీపంలో తుప్పల్లో ఓ మహిళ అపస్మారక స్థితిలో తలపై గాయంతో పడి ఉండటం స్థానికులు గుర్తించారు. 112 నంబరుకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళగా(30)గా గుర్తించారు. గోసంగివారి పేటకు చెందిన ఓ వ్యక్తి సోమవారం రాత్రి తనను తీసుకువెళ్లి దాడి చేసినట్లు ఆసుపత్రిలో స్పృహలోకి వచ్చిన తర్వాత చెప్పినట్లు సమాచారం. అత్యాచారం జరిగిందా? అనే విషయం వైద్య పరీక్షల్లో తేలనున్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని అల్లవరం పోలీసువారు తెలిపారు.

# రూ.10.30 లక్షలు శ్రీ నూకాలమ్మ హుండీ ఆదాయం



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్** :పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు జాతర అనంతరం 28 రోజులకు హుండీ లెక్కించగా రూ.10,30,346 రూపాయలు ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారిణి ఆర్.సౌజన్య తెలిపారు.ఈలెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా నేనున్నానంటున్న మంత్రి కందుల దుర్గేష్



-మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు నియోజకవర్గంలో 8025 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు

-నిడదవోలు మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, పెరవలి మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, ఉండ్రాజవరంలో 6025 మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం కొనుగోలుకు ఆదేశం

-రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ కొంటామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న మంత్రి దుర్గేష్

పెరవలి,మేజర్‌న్యూస్ : విత్తనం నుండి విక్రయం వరకు అన్నదాతకు అండగా ఉంటామని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రైతులకు హామీ ఇచ్చారు మే 14వ తేదీ బుధవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ.నిడదవోలు నియోజకవర్గంలో మరో 8025 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు..అందులో భాగంగా నిడదవోలు మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, పెరవలి మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, ఉండ్రాజవరం మండలంలో 6025 మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం కొనుగోలుకు ఆదేశించినట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో నిడదవోలు మండలంలోని అట్లపాడు,డి.ముప్పవరం,కోరుపల్లి,మునిపల్లి, పందలపర్రు, సమిశ్రగూడెం-1, సమిశ్రగూడెం-2, తాళ్లపాలెంలలో ఒక్కో గ్రామంలో 100 మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యం సేకరించనున్నామన్నారు. సింగవరం గ్రామంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఆదేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.అదే విధంగా పెరవలి మండలంలోని కానూరు-1,పిట్టల వేమరం, పెరవలి-1లో150మెట్రిక్ టన్నులచొప్పునధాన్యం సేకరిస్తామన్నారు. కానూరు అగ్రహారంలో 175 మెట్రిక్ టన్నులు, కాపవరంలో 75, నడుపల్లి, అజ్జరంలలో 50 మెట్రిక్ టన్నుల చొప్పున సేకరించనున్నామని పేర్కొన్నారు. అదే విధంగా ఖండవల్లి-3, ముక్కామల-1లో 100 మెట్రిక్ టన్నుల చొప్పున సేకరించనున్నారని వివరించారు.ఇక ఉండ్రాజవరం మండలంలోని కాల్దారి గ్రామంలో 1350, పసలపూడిలో 1100, మోర్త-2లో 950, ఉండ్రాజవరం-2,వడ్లూరులో 650 మెట్రిక్ టన్నుల చొప్పున, సత్యవాడలో 500, ఎస్ఆర్ పాలెంలో 400, తాడిపర్రులో 300, పలంగిలో 125 టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు.రైతు పండించిన ప్రతి ధాన్యంగింజ కొంటాంఅనిఇచ్చినమాటను నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ధాన్యం సేకరణలో గతంలో పడిన పాట్లు ఏ ఒక్క రైతు పడకూడదని ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతన్నకు తానున్నానంటూ మంత్రి కందుల దుర్గేష్ భరోసానిచ్చారు..

త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని తెలిపారు.అన్నదాత ఆరుగాలం శ్రమించిన ధాన్యం కొనుగోళ్ల విషయంలో దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దగాపడ్డ రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ధాన్యం లక్ష్యం పెంపుకు చర్యలు తీసుకోవడంపై నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచమని అడిగిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన మంత్రి కందుల దుర్గేష్ పని తీరుపై నిడదవోలు నియోజకవర్గ రైతాంగం సంతోషం వ్యక్తం చేసింది. అంతేగాక కూటమి ప్రభుత్వం వచ్చాక ధాన్యం కొనుగోళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# "కిషోరి వికాస్" సాధనే లక్ష్యంగా పనిచేస్తున్నాం..

-జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి



పిఠాపురం, మేజర్‌న్యూస్ : సూరి వికాస్ సాధన లక్ష్యంగా పనిచేస్తున్నామని, నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి అన్నారు. మే 2నుండి జూన్ 10వ తారీఖు వరకు జరుగుచున్న కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ 4వ షెడ్యూల్... మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి కె. విజయ ఆదేశాల మేరకు పిఠాపురం ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్ ఎస్ కె దుర్గా దేవి ఆధ్వర్యంలో... పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్‌దుర్గారాణి మాట్లాడుతూ ... కిషోర్ బాలికలు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా డెవలప్ చేయాలి, బాలల హక్కులు చట్టాలు కౌమర బాలబాలికల సమస్యలు, ఆరోగ్యవంతమైన నేను..నా పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, పిల్లల సంరక్షణలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహ నిర్మూలన చట్టాల గురించి అలాగే గురించి కౌమారంలో వచ్చే మార్పులు మరియు సమస్యల గురించి వివరించారు. 18 సంవత్సరములు నిండకుండా వివాహం చేస్తే సంభవించే అనర్ధాలు, ఫెసిలిటేటర్ బృంద చర్చ (గ్రూప్ డిస్కషన్), పిల్లలతో డ్రామాలు, రోల్ ప్లే లాంటివి చేయించడం ద్వారా పిల్లల్లో ఉన్న స్కిల్స్ కూడా డెవలప్ చేయడం వాళ్ళని ఎడ్యుకేట్ చేయడం అనే అంశాల మీద పిల్లలకు ఈ తరగతులలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంఎస్ కె లావణ్య, అంగన్వాడీ కార్యకర్తలు కిషోర బాలికలు పాల్గొన్నారు.

# సింగారమ్మ ఆలయ అర్చకురాలకు న్యాయం చేయకపోతే నిరాహార నిరాహార దీక్ష





జగ్గంపేట,మేజర్‌న్యూస్ : సింగారమ్మ చింత అమ్మవారి ఆలయ అర్చకురాలు వట్టికూటి సీతామహా లక్ష్మికి న్యాయం చేయకపోతే ఈనెల 22 నుంచి నిరాహారదీక్ష చేపడతామని సిపిఐ (ఎం ఎల్ ) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఎగుపాటి అర్జున్ రావు తెలిపారు.బాధితులతో కలిసి బుధవారం జగ్గంపేట జిల్లా పరిషత్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ సిం గారమ్మ ఆలయం వద్ద పూర్వం నుంచివంశపార్యపరంగా వస్తున్న అర్చకత్వాన్ని కొనసాగిస్తూ, అక్కడే చిన్నపాటి దుకాణం నిర్వహిస్తూ వట్టికూటి సీతామహాలక్ష్మి జీవనం సాగిస్తుందన్నారు. ఈమెపై మల్లి సాల గ్రామానికి చెందిన పెద్దలు, కమిటీ సభ్యులు కక్ష సాధింపు చర్యలకు పాల్ప డుతున్నారు. దౌర్జన్యంగా రాత్రికి రాత్రే దుకాణాన్ని ధ్వంసం చేయడంతో పాటుఅమ్మవారి నగలు,ఇతర విలువైన వస్తు వులను పట్టుకుపోయారన్నారు.ఈ ఘట నపై ఫిర్యాదులు అందించిన నేటికీ పోలీసులు కనీసం స్పందించక పోవడం అత్యంత దారుణమన్నారు. ఇదే అలుసుగా తీసు కున్న పెద్దలు మరల రెచ్చిపోయి సింగారమ్మ ఆలయం వద్ద వారి ఇంటిని కూల్చి వేసిన, పాకతో పాటు ఇతర సామాగ్రికి నిప్పంటించారన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ ఘటనపై విచారణ నిర్వహించి బాధితులకు న్యా యం చేయని పక్షంలో ఈనెల 22వ తేదీ నుంచి గోకవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేపడతామన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరా టం ఆగదనిస్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో బాధితులతో పాటు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు జగ్గంపూడి రాజా,నాగులపల్లి అప్పారావు, రొబ్బల శ్రీను, వీరబత్తులచిన్నబ్బు, సిద్దా బత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం



పెరవలి, మేజర్ న్యూస్ : మల్లేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలో మే 15 వ తేదీ గురువారం ఉదయం 05:30 గంటల నుండి ఉదయం 11:00 గంటల వరకు 33 కెవి / 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల మల్లేశ్వరం ,కడింపాడు ఫీడర్ల నందు ఆర్‌డి ఎస్ఎస్‌పనుల నిమిత్తం మల్లేశ్వరం,కడింపాడు,మరియు పిట్టలవేమవరం గ్రామములకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగును.వ్యవసాయ విద్యుత్ ఉదయం 5:00 గంటల నుండి 9:00గంటలవరకు మరియు12:00గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఇవ్వబడును.కావునవిద్యుత్ వినియోగ దారులు సహకరించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ఎం నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో కోరారు.

## శ్రీ మరిడమ్మ సన్నిధిలో స్పెషల్ మెజిస్ట్రేట్ ప్రత్యేక పూజలు



పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణం లో కొలువై ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మ వారిని బుధవారం కాకినాడ జిల్లా పెద్దాపురం స్పెషల్ మేజిస్ట్రేట్ జి. కృష్ణమాచార్యులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం తరపున శ్రీ అమ్మ వారి దర్శనం చేయించి, ఆసాదులు వేదపండితులు వేదఆశీర్వచనం ఇచ్చి ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారితీర్థ ప్రసాదములు అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది వెంకటరమణ, ఆశాధులు, వేద పండితులు పాల్గొన్నారు.

## ఆలమూరులో నలుగురికి గ్రేడ్-5 కార్యదర్శులుగా పదోన్నతి



ఆలమూరు,మేజర్‌న్యూస్ : మండలంలో నలుగురు సచివాలయ గ్రేడ్-6 కార్యదర్శులు (డిజిటల్ అసిస్టెంట్)లకు గ్రేడ్ 5 కార్యదర్శులుగా పదోన్నతి లభించింది.ఇటీవల గ్రేడ్-5 కార్యదర్శులు గ్రేడ్ 4 ల ం చా య ం తీ కార్యదర్శులుగా పదోన్నతి పొందిన సంగతి తెలిసిందే.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ మండలంలో పనిచేసే నలుగురికి గ్రేడ్-6 కార్యదర్శులను గ్రేడ్ -5 కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు బుధవారం కాకినాడ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కౌన్సిలింగ్ లో వారికి గ్రేడ్-5 స్థానాలను కేటాయించారు.బడుగువానిలంక గ్రేడ్ 6 కార్యదర్శి శివకుమార్ మడికి సచివాలయం-2 కు నియమించగా జొన్నాడ సచివాలయం-1లో పనిచేసే గుత్తుల అమృత వర్షిని రావులపాలెం మండలం రావులపాలెం సచివాలయం-4కార్యదర్శిగా నియమించారు.

అలాగే నర్సిపూడి సచివాలయం -1లో పనిచేసే హేమంత్ కుమార్ మూలస్థానం-2కి నియమించగా చొప్పెల్ల 1లో పనిచేసే ప్రసన్న కుమార్‌ను ఆత్రేయపురం మండలం పులిదిండికి నియమించారు.

ఈ పదోన్నతులు పొందిన కార్యదర్శిలను ఆలమూరు ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు, ఎంపీడీవో ఎ. రాజు తదితరులు అభినందించారు.

# ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం కమిషన్ పనిచేస్తుంది



- -వివక్ష ధోరణి చూపుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన
- -జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయాని

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం దేశ పౌరులకు కొన్ని ప్రాథమిక హక్కులు కల్పించిందని, వాటిని ప్రజలకి అందించడంలో ప్రభుత్వ శాఖలు వివక్ష ధోరణి చూపుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు ఆ హక్కులు పొందేలా జాతీయ మానవ హక్కుల కమిషన్ కృషి చేస్తుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సంబంధిత శాఖల అధికారులతో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయాని సమావేశం నిర్వహించారు. అంతకు ముందు జిల్లా అధికారులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ భారతి సయాని మాట్లాడుతూ... ప్రజల విషయంలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే కమిషన్‌కు ఫిర్యాదు చేస్తేచట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం పరంగా అందించాల్సిన సేవలు విషయంలో కూడా కమిషన్‌ను సంప్రదించ వచ్చని తెలిపారు. ఇప్పటి వరకు 39 గిరిజన వసతి గృహాలు, ఎస్టి కాలనీలు, పాఠశాలలు, మండల తాహసీల్దార్ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వారి సమస్యల ను తెలుసుకున్నామని, వాటి పరిష్కారానికై కమిషన్ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పింఛన్లు అందక బాధపడుతున్న బాధితులకు పింఛన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని,మహిళల గౌరవానికి, భద్రతకు ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రజల ఇబ్బందులను సుమోటోగా స్వీకరిస్తామని మానవహక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి తెలిపారు. ట్రైబల్ హాస్టల్స్, ఎస్టి కాలనీ లు, పాఠశాలలు, మండల తాహసీల్దార్ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు చేస్తామని, మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నట్లు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో ప్రభుత్వ అధికారులు స్పందించక పోతే ఎన్‌హెచ్ఆర్‌సికి నేరుగా అర్జీలు పెట్టుకోవ చ్చని తెలిపారు.

జాతీయ మానవ హక్కుల సంఘం స్వయం ప్రతిపత్తి సంఘం అని దీనికి ఏ రాష్ట్రం లోనూ అనుబంధ సంఘా లు లేవని స్పష్టం చేశారు. నేరుగా మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చెయ్యలేని వ్యక్తులు ఆన్లైన్ ద్వారా నేరుగా ఫిర్యాదులు చేసుకోవచ్చు అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి, కే.విజయ కుమారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కే.ఎన్. జ్యోతి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టి.ఐ.ఐ.కె.ఎంతో నన్నయ ఎం.ఓ.యు



రాజానగరం, మేజర్ న్యూస్ : ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్‌తో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. బుధవారం యూనివర్సిటీ ఈసీ హాల్లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ హాజరయ్యారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ఇసాంక పి గమగే సహ వ్యవస్థాపకుడు, ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్, శ్రీలంక వారు ఎం ఓ యు పత్రాలపై సంతకాలు చేసి వీసీ సమక్షంలో పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తాను వీసీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అంతర్జాతీయ సంస్థతో ఎం.ఓ.యూ. కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఎం ఓ యు ద్వారా అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ, జాయింట్ రీసెర్చ్, జాయింట్ కాన్ఫరెన్సెస్, వెబినార్స్ వర్క్ షాప్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్, జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్స్, కమ్యూనిటీ సర్వీసెస్, పబ్లికేషన్ సపోర్ట్ సర్వీసెస్ వంటి పరస్పర సహకారం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో ఈ ఎం ఓ యు ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు లబ్ధి పొందాలని వీసీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డా.వి.పెర్సిస్ కోఆర్డినేటర్ యూనివర్సిటీ ఐ.క్యూ.ఎ.సి, డా. మొరవాక ధమ్మరఖిత థెరో, పాళీ మరియు బౌద్ధ అధ్యయనాల విభాగం, శ్రీ జయవర్ధనేపుర విశ్వవిద్యాలయం శ్రీలంక, ప్రొ. నిమాలి తక్షిలా వితనాగే, పాళీ మరియు బౌద్ధ అధ్యయనాల విభాగం, శ్రీ జయవర్ధనేపుర విశ్వవిద్యాలయం, శ్రీలంక మరియు విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు



పెరవలి,మేజర్‌న్యూస్ : అన్నవరప్పాడు గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయములో హుండీలు లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశములు మేరకు తీపర్రు గ్రూపు దేవాలయంల కార్యనిర్వహణాధికారి ఎంవీ రామయ్య పర్యవేక్షణలో మే 14వ తేదీ బుధవారం జరిగింది. ఈ హుండీ లెక్కింపులో 69 రోజులకు గాను ప్రధాన హుండీల ద్వారా రూ 7,14,380 లు మరియు అన్నదాన హుండీ ద్వారా రూ 16,903 లు వెరసి రూ 7,31,283 లు ఆదాయం సమకూరినది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు.విదేశీ కరెన్సీ మరియు వెండి, బంగారము వచ్చి ఉండలేదు అని రాధాకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, దాతలు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# నగరంలో మురుగునీటి మళ్ళింపు పైపులైన్ పనులు త్వరలో పూర్తి చేస్తాం

- ఇప్పటికే 1.2 కిలో మీటర్లు పనులు పూర్తి
- మిగతా 2 కిలో మీటర్ల పనులు త్వరలో పూర్తి చేయిస్తాం
- నగరానికి కీలకమైన ఎన్.ఆర్.సి. పైపులైన్ పనులు పరిశీలించడం జరిగింది
- అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : రాజమండ్రి నగరలో మురుగునీటి సమస్య పరిష్కారంకోసం మురుగునీరు మళ్లించేందుకు ఎంతో కీలకమైన ఎన్.ఆర్.సి. పంపింగ్ స్టేషన్ పైపు లైన్ పనులు త్వరలో పూర్తవుతాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. బుధవారం ముగ్గపేట వద్ద జరుగుతున్న పైపులైన్‌పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ నగరంలోని మురుగునీరు గోదావరి నదిలో కలవకుండా మళ్లించేందుకు లింగంపేట వాంబే గృహాల వద్ద ఉన్న ఎన్.ఆర్.సి పి.పి. పంపింగ్ స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. 450 హెచ్.పి.సామర్థ్యంతో నెలకొల్పిన ఈ పంపింగ్ స్టేషన్ వద్ద నుంచి పైపులైన్ స్వతంత్ర ఆసుపత్రి, దేవీ చౌక్, ఆజాద్ చౌక్, ముగ్గపేట, శీలం నూకరాజు లే అవుట్, కిమ్స్ ఆసుపత్రి, పెట్రోల్ బంక్, షెల్టాన్ హోటల్ మీదుగా 3.5కి.మీ ప్రవహించి ఆవలో కలుస్తుందని చెప్పారు. 15 సంవత్సరాల క్రితంవేసిన ఆర్.సి.సి. పైపులైన్లు తుప్పు పట్టి కాలక్రమేణా దెబ్బతిని నీరు లీకవ్వడం వల్ల ఏడాది క్రితం ముగ్గపేట వద్ద భూమి కుంగిపోయి లారీ దిగబడి పోయిందని చెప్పారు. నాడు ప్రతిపక్ష నాయకునిగా రోడ్డు దెబ్బతిన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. అలాగే శీలంనూకరాజు లే అవుట్, పెట్రోల్ బంక్ వద్ద కూడా రోడ్డు కుంగిపోయిందని ఆయన చెప్పారు. కాని ఆనాడు ఎలాంటి చర్యలుతీసుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈపైపులైన్ పనుల కోసం ఫేజ్-1లో కార్పొరేషన్ జనరల్ నిధులు రూ.97లక్షలతో 440 మీటర్ల పనులను శీలం నూకరాజు రోడ్డు వద్దనుంచి ప్రారంభించామని చెప్పారు. దెబ్బతిన్న ఆర్.సి.సి. పైపుల స్థానంలో నాణ్యత కలిగి ఎక్కువ కాలం పని చేసే డిఐ పైపులు వేయిస్తున్నామని తెలియజేశారు. ప్రస్తుతం శీలం నూకరాజు రోడ్డువద్ద పైపులైన్ పనులు పూర్తి అవ్వడంతో పాటు రోడ్డు పనులు కూడా పూర్తయినట్లు చెప్పారు. ప్రస్తుతం 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.20 కోట్లతో ముగ్గపేటవద్ద పైపులైన్‌పనులు కూడా మొదలయ్యాయని, ఇప్పుడు పైపులైన్ పనులు వేగం పెంచి పూర్తి నాణ్యతతో 1.2 కి.మీ పూర్తి చేయించగలిగా మన్నారు. మిగతా 2కి.మీ పైగా ఉన్న పైపు లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. పైపులైన్ పనులు కూడా నాణ్యతతో జరిగేలా భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో స్థానిక అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కథలపై అవగాహన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా ఉదయం 8. గంటల నుండి 9 .గంటల వరకు పుస్తక పఠనం లో భాగంగా సృజనాత్మక కృత్యాలు నిర్వహించడం జరిగినది 9 గంటల నుండి 10 గంటల వరకు తెలుగులో సంధులు సమాసాలు గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాళ్లపల్లి వెంకటేశ్వరరావు, మరియు గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లయ్య విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

# శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఆడిట్ అసిస్టెంట్ అధికారి



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా, పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారిని బుధ వారం కాకినాడ జిల్లా ఆడిట్ అసిస్టెంట్ ఆఫీసర్ రమణారావు దర్శించుకున్నారు.

వీరికి అసిస్టెంట్ కమిషనర్ కేవిజయలక్ష్మి పర్యవేక్షణలో దేవస్థానం తరపున శ్రీ అమ్మ వారి దర్శనం చేయించి, ఆసాదులు వేదపండితులు వేదఆశీర్వచనం ఇచ్చి ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారితీర్థ ప్రసాదములు అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.